తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
23 అక్టోబర్ 2026
పేజీలు : 08



Follow :

# అర్హులకు సంక్షేమం.. అందరికీ అభివృద్ధి ఫలాలు

## ఏడాది పాలనలో అభివృద్ధికి ప్రత్యేక ముద్ర

- విద్య, వైద్యం, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి
- ఇందిరమ్మ ఇళ్లు, అంగన్వాడీ భవనాల నిర్మాణానికి ప్రాధాన్యం
- రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన
- రాజన్న ఆలయ విస్తరణ, పర్యాటక అభివృద్ధిపై పర్యవేక్షణ






**రాజన్న సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 22 (జనంసాక్షి):**

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం.. అభివృద్ధి ఫలాలను ప్రజలందరికీ చేరవేయడమే లక్ష్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముందుకు సాగుతున్నారు. విద్య, వైద్యం, సంక్షేమం, వ్యవసాయం, పర్యాటకం తదితర రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు. 2025 అక్టోబరు 23న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆమె ఏడాది కాలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు మండలాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో లబ్ధిదారులతో మాట్లాడుతున్నారు. రూ.5 లక్షల ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నారు. మేస్త్రీలు, నిర్మాణ సామగ్రి సరఫరాదారులతో సమన్వయం చేస్తూ పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఏడాది కాలంలో 3 వేలకుపైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా కృషి చేశారు. పూర్తయిన ఇళ్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా విద్యాలయాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతులు కల్పించడం పై దృష్టి సారించారు. ఆకస్మిక తనిఖీల ద్వారా బోధన, విద్యార్థుల హాజరు, ఆహార నాణ్యతను పరిశీలిస్తున్నారు. కామన్ డైట్ అమలు తీరును సమీక్షిస్తూ, విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. బాలికల వసతి గృహాల్లో సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఇన్సినిరేటర్లు, ఫ్రీజర్లు ఏర్పాటు చేయడంతోపాటు తాగునీరు, మరుగు దొడ్లు, వంటశాలల వసతులను మెరుగుపరిచారు. వైద్యులతో క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టారు.

బాలల ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. జిల్లాలోని 586 అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందేలా పర్యవేక్షిస్తు న్నారు. 'ప్రతి మంగళవారం 10 నిమిషాలు' కార్యక్రమంతో పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న 48 అంగన్వాడీ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయించారు. మరో 10 భవనాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. 153 కేంద్రాల్లో పోషణ వాటికలు ఏర్పాటు చేయడంతోపాటు 37 కేంద్రాల్లో మరుగు దొడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించారు. దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ, వృద్ధాశ్రమంలో మెరుగైన వసతుల కల్పనపైనా దృష్టి సారించారు.

వ్యవసాయంలో పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తూ వరికి ప్రత్యామ్నాయం గా పప్పుదినుసులు, కూరగాయలు, ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. రైతు వేదికలు, గ్రామసభల్లో సమావేశాలు నిర్వహిస్తూ నీటి వనరుల సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటల ప్రయోజనాలను వివరిస్తున్నారు. ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెంచేందు కు ఉద్యాన, వ్యవసాయ శాఖలతో సమన్వయం చేస్తున్నారు. జిల్లాలో 700 ఎకరాలకు పైగా కొత్తగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టేలా ప్రోత్సహిం చారు. ప్రత్యామ్నాయ పంటలు సాగుచేస్తున్న రైతుల క్షేత్రాలను సందర్శించి దిగుబడి, ఆదాయ వివరాలను తెలుసుకుంటున్నారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై ప్రతి శుక్రవారం క్షేత్రస్థాయిలో సమీక్షిస్తున్నారు. బద్ది పోచమ్మ ఆలయం, 80 అడుగుల రహదారి నిర్మాణాల పురోగతిని పరిశీలిస్తూ పనులు వేగంగా పూర్తయ్యేలా అధికారులకు సూచనలు చేస్తున్నారు. గుడి చెరువు బండ్ పార్కు సుందరీకరణ, నాంపల్లి గుట్టపై యుద్ధ విమానం ఏర్పాటు, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వైభవాన్ని చాటే విగ్రహాల ఏర్పాటుతో పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా నేతన్న బజార్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గోదాముల నిర్మాణాలకు సంబంధించిన కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇందిరా మహిళా శక్తి భవనాన్ని సీఎం ప్రారంభించేలా సమన్వయం చేశారు. ఎన్నికల నిర్వహణలో ప్రతిభకు గాను ఉత్తమ ఎన్నికల నిర్వహణ అవార్డు అందుకున్న ఆమె, జిల్లాలో గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించడంలోనూ కీలక పాత్ర పోషించారు. ఉపాధి హామీ పనుల కల్పనలో జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలిపేందు కు శాశ్వత ఆస్తుల కల్పన, సహజ వనరుల సంరక్షణ పనులకు ప్రాధాన్య మిస్తున్నారు. వేములవాడలో మహాశివరాత్రి జాతరను సమర్థంగా నిర్వహిం చేందుకు అన్ని శాఖలను సమన్వయం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ వైద్య సేవలు, మందుల పంపిణీ, ప్రసూతి సేవలను పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలో 421 మంది క్షయ రోగులకు పోషకా హార కిట్లు అందించడంతోపాటు మంగళ, శుక్రవారాల్లో డ్రైడే పాటించేలా చర్యలు తీసుకుంటున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 167 మహిళా సంఘాల భవనాల నిర్మాణాలు చేపట్టగా, 21 పూర్తయ్యాయి. సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణతో జిల్లా సమగ్రాభివృద్ధికి కలెక్టర్ కృషి చేస్తున్నారు.







# దసరా తర్వాతే బతుకమ్మ





లోపలి పేజీలో

- దొర జారీ చేసిన హుకుం నేటికీ కొనసాగింపు
- నిజాం పాలన నాటి ఆనవాయితీ.. ఏళ్లుగా అదే సంప్రదాయం

రాష్ట్రమంతా దసరాకు ముందు తొమ్మిది రోజులు బతుకమ్మ సంబురాలు జరుపుకుంటే.. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో మాత్రం దసరా అయిపోయిన తర్వాతే బతుకమ్మ పండుగ జరుగుతుంది. ఇది నేటి ఆచారం కాదు.. నిజాం పాలన నాటి చరిత్రకు గుర్తు. పెద్దలు చెప్పిన కథల ప్రకారం

రుద్రంగి అక్టోబర్ 22 (జనం సాక్షి) :



# ఎల్‌నినో నేపథ్యంలో సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలి




◆విద్యుత్, తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

◆యాసంగిలో వరి సాగు చేపట్టకుండా క్షేత్రస్థాయిలో రైతులకు విస్తృత అవగాహన

◆అధికారులతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 జనంసాక్షి:** ఎల్‌నినో ప్రభావంను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీలుగా రానున్న రోజుల్లో తాగునీరు, విద్యుత్ అవసరాలకు సంబంధించి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. యాసంగి సీజన్‌లో వరి సాగు చేయకుండా క్షేత్రస్థాయిలో రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. సంప్రదాయంగా వస్తున్న వరి పంటకు బదులుగా నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ రానున్న రోజుల్లో ఎదురయ్యే విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా అధిగమించాలని సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యల విషయమై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, వారికి దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావం అంతకంతకు తీవ్రరూపం దాలుస్తున్న దృష్ట్యా, రానున్న పరిస్థితులను ముందుగానే అంచనా వేసి తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యాసంగిలో వరి సాగుకు నీటి సరఫరా అందుబాటులో ఉండే అవకాశం లేనందున వరి సాగు చేయవద్దని గ్రామగ్రామాన రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. తక్కువ నీటితో, స్వల్ప వ్యవధిలో దిగుబడులు అందించే ప్రత్యామ్నాయ పంటల గురించి రైతులకు తెలియజేయాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ పామ్, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు వంటి పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించేలా చూడాలన్నారు. గ్రామస్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల పరిస్థితి వివరించాలని తెలిపారు. రైతులు నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా వరి విత్తుకుంటే నష్టపోయే ప్రమాదం ఉన్నందున ముందస్తుగానే వారికి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. రానున్న ఎనిమిది నుండి పది నెలలకు సంబంధించి గ్రామాల వారీగా సమగ్ర ప్రణాళికలు రూపొందించి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ప్రతి గ్రామంలో తాగునీటి అవసరాలు, సాగునీటి లభ్యత, భూగర్భ జలాల స్థితి, విద్యుత్ వినియోగం, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ పనులపై ముందస్తు అంచనాలు రూపొందించాలని తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకునేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ మరింతగా పెరిగే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలం వరకు జిల్లాలో ఎక్కడ కూడా ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన మంచినీటి పైప్ లైన్ల మరమ్మతులు, నూతన నిర్మాణాలు, వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకోవడం వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరిస్తూ, నీటి సరఫరా వ్యవస్థలు సక్రమంగా పని చేసేలా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయ కుమారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన మాజీ జెడ్పీ చైర్మన్ దఫెదర్ రాజు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పీ చైర్మన్**



నిజాంసాగర్, అక్టోబర్ 22 **జనంసాక్షి:** హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దఫెదర్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. దసరా పండుగను పురస్కరించుకొని కేటీఆర్‌ను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంద ర్భంగా నేతల మధ్య ఆత్మీయ పలకరింపులు చోటుచేసుకున్నాయి. పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని రాజకీయ నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ స్నేహపూర్వక వాతావరణంలో కలుసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీలో దఫెదర్ రాజు కేటీఆర్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేయగా, అక్కడ ఆత్మీయ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, విద్యార్థి నాయకుడు రాజారామ్ యాదవ్ పాల్గొన్నారు. దసరా పండుగ సందర్భంగా జరిగిన ఈ భేటీ నాయకుల మధ్య పరస్పర సౌహార్దాన్ని ప్రతిబింబించింది.



## మండల వ్యాప్తంగా చర్మంపై ల మచ్చలు గుర్తింపుకు ఇంటింటి సర్వే

**అనుమానితులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలి:డాక్టర్ యమిమా**

**భిక్కనూరు అక్టోబర్ 22 (జనంసాక్షి):** భిక్కనూరు మండలం కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శరీరంపై మచ్చలు ఉన్న వారిని గుర్తించేందుకు ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లిసర్వే నిర్వహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గురువారం ఈసర్వేను సిబ్బంది ప్రారంభించారు.ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ యమిమా మాట్లాడుతూ ఈనెల 22 తేదీనా ప్రారంభమైన సర్వే నవంబర్ 4 వరకు కొనసాగుతుంది.ప్రతిరోజు ఉదయం 9 గంటల వరకు సర్వే నిర్వహించి శరీరంపై అనుమానస్పద మచ్చలు ఉన్న వారిని గుర్తించి తదుపరి వైద్య పరీక్షల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని ఆదేశించారు.ఈసర్వేలో ఆశ కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించినా వేల ప్రజలు సహకరించి శరీరంపై అనుమానస్పద మచ్చలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా,ఆరోగ్య పరిస్థితులను పరిశీలిస్తూ ఈలక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి అవసరమైన వైద్య పరీక్షలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## కేటీఆర్‌కు విజయదశమి శుభాకాంక్షలు

**జనం సాక్షి, గంభీరావుపేట:**



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను గంభీరావు పేట మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంభీరావుపేట మండల బీఆర్ఎస్ నాయకులు పాపగారి వెంకటస్వామి గౌడ్, పిట్ల బాబు, చేరాల నిఖిల్ గౌడ్ పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసులు నమోదు

**గాంధారి అక్టోబర్ 22 జనంసాక్షి**

గాంధారి మండల కేంద్రంలో బుధవారం దుర్గా దేవి శరన్నవరాత్రులు ముగించుకుని శోభాయాత్రగా బయలుదేరిన తరుణంలో డీజే కు అనుమతి నిరాకరించడంతో భక్తులు మరియు పోలీసులకు వాగ్వాదం జరిగింది. భాగంగా పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని అంతేకాకుండా రోడ్డుపై బైఠాయించి ఎస్ఐ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేశామని ఎస్సై మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ విధులకు ఆటంకం కలిగించిన ప్రతి ఒక్కరిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## బంజారా భవనానికి నిధులు మంజూరు చేస్తాం

**రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు**

**బంజారా భవనానికి నిధుల మంజూరుపై చర్చ**

**సిరికొండ, అక్టోబర్ 22 జనంసాక్షి:**

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతిరెడ్డిని బంజారా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో బంజారా భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరుతూ చర్చించారు. బంజారా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసే విషయం లో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. బంజారా సమాజానికి భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, సామాజిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.బంజారా భవనానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతిరెడ్డికి బంజారా నాయకులు, మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.





## నాయక్‌పోడు విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాల విషయంలో న్యాయం చేయాలి జిల్లా అధ్యక్షులు గాండ్ల రామచందర్

**ఆదివాసీ నాయక్‌పోడు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొమురం భీం 125వ జయంతి వేడుకలు**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 జనంసాక్షి:** ఆదివాసీ నాయక్‌పోడు సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్‌లోని బోర్గాం, వినాయక్ నగర్‌లో ఉన్న రుక్మిణి ఛాంబర్స్‌లో కొమురం భీం 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగేరావు (ఐూ) ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు గాండ్ల రామచందర్ మాట్లాడుతూ, నాయక్‌పోడు సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు కుల ధ్రువీ కరణ పత్రాల వెరిఫికేషన్ ప్రక్రియలో పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారుల స్థాయి లో జరుగుతున్న జాప్యం, ఎదురవుతున్న ఆటంకాల కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. విద్యార్థుల విద్యా, ఉపాధి అవకాశాలకు కుల ధ్రువీకరణ పత్రాలు అత్యంత కీలకమని, ఈ ప్రక్రియలో తలెత్తుతున్న సమస్యలు వారి భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణమే స్పందించి, అర్హులైన విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. కుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నాయక్‌పోడు విద్యార్థులకు న్యాయం జరిగే వరకు సంఘం తరఫున సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, అవసరమైతే తదుపరి కార్యాచరణ చేపడతామని గాండ్ల రామచందర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు దాసన్న విఠల్‌రావు, సంఘం గౌరవ అధ్యక్షులు బందారి భోజన్న, శానం పవన్ కుమార్ , పుట్ట గంగాధర్, మర్రి మహేష్, పుట్ట సుగంధర్, మన్నె గంగాధర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల సమగ్ర అభివృద్ధికి కృషి

## కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (జనంసాక్షి)** జిల్లాలోని గ్రంథాలయాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు, విద్యావంతులు, సీనియర్ సిటిజన్లకు మెరుగైన సేవలు అందించే దిశగా కృషి చేస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను సత్కరించి పండుగ శుభాకాంక్షలు అందజేశారు. కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలను స్వీకరించారు. అనంతరం జిల్లాలోని గ్రంథాలయాల సమగ్ర అభివృద్ధి, పాఠకులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, నాణ్యమైన పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. ముఖ్యంగా గ్రూప్స్, ఎస్ఎస్సీ, బ్యాంకింగ్, పోలీస్ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉపయోగపడే పోటీ పరీక్షల పుస్తకాలు, జనరల్ నాలెడ్జ్ గ్రంథాలు, ప్రామాణిక అధ్యయన సామగ్రి, దినపత్రికలు, మాసపత్రికలను గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచాల్సిన అవసరాన్ని వివరించారు. అదేవిధంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలు, ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు అవసరమైన అధ్యయన సామగ్రి, విద్యావంతులకు ఉపయోగపడే విజ్ఞాన సంబంధిత పుస్తకాలు, జీవిత చరిత్రలు, సాహిత్య గ్రంథాలను అందుబాటులోకి తీసుకురావడంపై చర్చించారు. సీనియర్ సిటిజన్ల అభిరుచులకు అనుగుణంగా పుస్తకాలను సమకూర్చడంతో పాటు అన్ని వర్గాల పాఠకులకు గ్రంథాలయాలు మరింత చేరువ కావాల్సిన అవసరాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రంథాలయాల్లో పుస్తకాల సంఖ్యను పెంచడంతో పాటు పఠనానికి అనుకూలమైన వాతావరణం, మెరుగైన సౌకర్యాలు, అవసరమైన మౌలిక వసతులను కల్పించడం ద్వారా గ్రంథాలయాలను విజ్ఞాన కేంద్రాలుగా తీర్చిదిద్దాలని చైర్మన్ ఆకాంక్షించారు. జిల్లాలోని గ్రంథాలయాలను బలోపేతం చేసి విద్యార్థులు, యువత, పాఠకులకు మరింత నాణ్యమైన సేవలు అందించేలా అభివృద్ధి చర్యలు చేపట్టే అంశాలపై జిల్లా కలెక్టర్‌తో చర్చించారు.

## బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాడ వెంకట్ రెడ్డి

### రెండోసారి బాధ్యతలు.. కొత్తగట్టు గ్రామానికి చెందిన నేతకు అభినందనలు



**శంకరపట్నం అక్టోబర్ 22 జనంసాక్షి:** శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన మాడ వెంకట్ రెడ్డి కరీంనగర్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా రెండోసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డికి వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## వ్యాన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక -అధ్యక్షుడిగా చుంచు సురేష్



**పెద్దపల్లి,అక్టోబర్ 22(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణ వ్యాన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చుంచు సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గురువారం స్థానికంగా నిర్వహించిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవ తీర్మానం చేసి ఆయనకు మరోసారి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు.గతంలో ఆయన సంఘానికి అందించిన నిస్వార్థ సేవలను,వ్యాన్ యజమానులు,డ్రైవర్ల సమస్యల పరిష్కారంలో చూపిన చొరవను కొనియాడిన సభ్యులు,ఆయన సమర్థవంతమైన నాయకత్వాన్ని బలపరుస్తూ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఇదే సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా అలవపాటి అజయ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా బండి రాజబాబు, కార్యదర్శిగా గంట అరుణ్ కుమార్, కోశాధికారిగా జీజుల చంద్రశేఖర్,ముఖ్య సలహాదారులుగా బూత్కూరి తిరుపతి, ఎండి జహీర్,మూర్తి,మేరదుద్దీన్,సదయ్య, ఇర్ఫాన్,చంద్రబాబు, శ్రీనివాస్,బండి రఘు,రమేష్,ఎగ్ బాల్ తదితరులను నియమించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చుంచు సురేష్ మాట్లాడుతూ తనపై విశ్వాసముంచి తిరిగి అధ్యక్ష పగ్గాలు అందించిన అసోసియేషన్ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.వ్యాన్ కార్మికుల, యజమానుల హక్కుల పరిరక్షణకు,వారి సంక్షేమానికి నిరంతరం పాటుపడతానని,అందరినీ సమన్వయం చేసుకుంటూ అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను సంఘ ప్రతినిధులు,మిత్రులు శాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## రైస్ మిల్లుల బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి కలెక్టర్ కోయ శ్రీహర్ష

- రెండు, మూడు రోజుల్లో బకాయిలు చెల్లించకపోతే నిబంధనల ప్రకారం ఆస్తులు,బ్యాంకు ఖాతాలు సీజ్ చేయాలి
- డిఫాల్టర్ రైస్ మిల్లర్ల ఆస్తులు, బ్యాంకు ఖాతాలను గుర్తించాలి

**పెద్దపల్లి,అక్టోబర్ 22(జనంసాక్షి) :** రైస్ మిల్లుల నుంచి రావాల్సిన బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి సంబంధిత రైస్ మిల్లర్లు, అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షే మాట్లాడుతూ, బకాయిలు చెల్లించని డిఫాల్టర్ రైస్ మిల్లర్ల ఆస్తులు, బ్యాంకు ఖాతాలను గుర్తించాలని ఆదేశించారు.రెండు, మూడు రోజుల్లోగా బకాయిలు చెల్లించని పక్షంలో రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం నిబంధనలకు అనుగుణంగా సంబంధిత రైస్ మిల్లుల ఆస్తులు, బ్యాంకు ఖాతాలను సీజ్ చేయాలని స్పష్టం చేశారు.అదేవిధంగా,సంబంధిత రైస్ మిల్లర్లు,వారి కుటుంబ సభ్యుల ఆస్తుల లావాదేవీలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బకాయిల వసూళ్ల ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్,జిల్లా జిల్లా మేనేజర్ ఎం శ్రీకాంత్,డి.సి.ఓ.శ్రీమాల,ఆర్డీఓ గంగయ్య, సంబంధిత అధికారులు,తదితరులు,పాల్గొన్నారు.

## సింగరేణి సింహ గర్జన విజయవంతం కావడంపై కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన

### - పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి,ప్రశాంత్ రెడ్డి



**పెద్దపల్లి,అక్టోబర్ 22(జనంసాక్షి) :** ఇటీవల గోదావరిఖనిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సింగరేణి సింహ గర్జన కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, దాసరి ప్రశాంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ సింగరేణి సింహ గర్జన సభ విజయవంతంలో భాగస్వాములైన దాసరి ప్రశాంత్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు.అదేవిధంగా పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సభ విజయవంతానికి చేసిన కృషిని ప్రశంసించారు.పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో నాయకులు, కార్యకర్తలు చూపిన ఐక్యత,నిబద్ధత అభినందనీయమని పేర్కొన్నారు.



## చిన్నకల్వల సహకార కేంద్రాన్ని పరిశీలించిన బృందం

**సుల్తానాబాద్,అక్టోబర్ 22 (జనంసాక్షి) :** మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార చిన్నకల్వల సంఘాన్ని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో,చిన్నకల్వల సహకార సంఘాన్ని,ఆంధ్రప్రదేశ్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధికారులు అసిస్టెంట్ జెనరల్ మేనేజర్ సిబ్బంది సంఘం చేస్తున్న వివిధ రకాల వ్యాపారాలను పరిశీలించారు.వారి వెంట పాక్స్ డెవలప్మెంట్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, సహకార సంఘ కార్యదర్శి వల్లకొండ రమేష్ సంఘం యొక్క వివరాలను తెలిపారు.సంఘము అందజేస్తున్న క్రాప్ లోన్,దీర్ఘకాలీక రుణాలు,చిరువ్యాపారస్తులకు రుణాలు,పెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్, గోదాములు, పెట్రోల్ పంపు,పరిశీలించి సుముఖత వ్యక్తం చేశారు.రానున్న తరుణంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కరీంనగర్ వారి సహకారంతో ఫంక్షన్ హాల్,గోల్డ్ లోన్ ఇచ్చుటకు ప్రణాళికలు చేస్తున్నట్లు సంఘం అధ్యక్షులు గౌరవెల్లి మురళీధర్ రావు తెలిపారు.



## పేదల పక్షాన నిలిచి పోరాడిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న: కలెక్టర్ కోయ శ్రీహర్ష




**పెద్దపల్లి,అక్టోబర్ 22(జనంసాక్షి) :** పేద ప్రజల పక్షాన నిలిచి, అణగారిన వర్గాల కోసం పోరాడిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం పండుగ సాయన్న జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,నిజాం పాలన కాలంలో ప్రజలను దోపిడీ చేస్తున్న దొరలు,దేశ్‌ముఖ్‌లు, అధికారులు, సంపన్నులకు వ్యతిరేకంగా పండుగ సాయన్న పోరాటం చేశారని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలిచి, సంపన్నుల వద్ద ఉన్న ఆస్తులను పేదలకు పంచిపెట్టినందుకు ఆయన తెలంగాణ రాబిన్‌హుడ్‌గా ప్రసిద్ధి చెందారని పేర్కొన్నారు. పండుగ సాయన్న కేవలం సంపన్నుల నుంచి ఆస్తులను తీసుకొని పేదలకు పంచిపెట్టడానికే పరిమితం కాకుండా, ఆనాటి నిజాం పాలనలోని అధికార వ్యవస్థను ప్రశ్నించి, అధికారులను ఎదిరించారని తెలిపారు. తనదైన పాలనా వ్యవస్థను ఏర్పాటు చేసుకొని, సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించేందుకు ప్రయత్నించారని వివరించారు. ఆధిపత్య శక్తులైన దేశ్‌ముఖ్‌లు, కరణాలు, పటేళ్లు, భూస్వాముల కుట్రల కారణంగా పండుగ సాయన్న నిజాం ప్రభుత్వ హయాంలో హత్యకు గురయ్యారని ఆయన చరిత్రను స్మరించుకున్నారు. ప్రజల కోసం పోరాడిన పండుగ సాయన్న జీవితం, ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు.పండుగ సాయన్న వీరోచిత పోరాట గాథను నేటికీ దర్శనం మొగులయ్య వంటి జానపద గాయకులు 12 మెట్ల కిన్నెరపై ఆలపిస్తూ ప్రజలకు చేరవేస్తున్నారని తెలిపారు. ప్రజల కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్సీ డిఓ రవీందర్, జిల్లా సహకార అధికారి శ్రీ మాల,కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్,జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు,బీసీ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# ఎస్ఆర్ఎస్పీ ఇందిరమ్మ వరద కాలువ పనులకు రూ.251.951 కోట్ల మంజూరిపై సంబరాలు

- **సిసి లైనింగ్ పనుల టెండర్లకు అనుమతి లభించడంపై హర్షాతిరేకాలు**
- **మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్న నాయకులు,రైతులు**

**చిగురుమామిడి అక్టోబర్ 22(జనంసాక్షి):** హుస్నాబాద్ నియోజకవర్గ రైతాంగానికి దసరా కానుకగా ఎస్ఆర్ఎస్పీ ఇందిరమ్మ వరద కాలువ పనుల కోసం రూ.251.951కోట్లు మంజూరు కావడం పట్ల రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో ఈ నిధులు విడుదల కావడం పట్ల గురువారం చిగురుమామిడి మండల కేంద్రంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని బాణసంచా కాల్చి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ ఇందిరమ్మ వరద కాలువ ప్యాకేజీ-3 పనుల కోసం రూ.211.172కోట్లతో పరిపాలనా ఆమోదం లభించిందని తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో ప్రధాన కాలువల్లో సిసి లైనింగ్,అదనపు నిర్మాణాల పనుల కోసం మరో రూ.40.771కోట్లతో టెండర్లకు అనుమతి రావడం హుస్నాబాద్ నియోజకవర్గ వ్యవసాయ రంగానికి ఒక కీలక ముందడుగు అని కొనియాడారు.ఈ నిధుల మంజూరుతో కాలువ చివరి ఆయకట్టు రైతులకు కూడా సకాలంలో సాగునీరు అందుతుందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ విజయవంతమైన సంబరాల కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు మర్కా రాజ్ కుమార్ గౌడ్,డీసీసీ కార్యదర్శులు బడుకొలు దేవేందర్ రెడ్డి,సాంబారి బాబు, సర్పంచ్ లు ఆకవరం భవాని శివప్రసాద్, అలువాల శంకర్, గూళ్ల రజిత రాజు,గోగురి లక్ష్మి మురారి రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు పోటు మల్లారెడ్డి, శ్రీరామోజు రాజకుమార్,ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు పూల లచ్చిరెడ్డి,సిరవేణి సంపత్,కాత తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.





**ఉద్యమకారుడు రుద్రారపు పోచమల్లయ్య మోకిడి రాజయ్య పార్థివ దేహాలకు, నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**సైదాపూర్ అక్టోబర్ 22( జనంసాక్షి)** సైదాపూర్ మండల పరిధిలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన ఉద్యమకారుడు, బొమ్మకల్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రారపు రాజేంద్రప్రసాద్ తండ్రి రుద్రారపు పోచమల్లయ్య గుండెపోటుతో మరణించారు అలాగే గేరేపల్లి గ్రామానికి చెందిన మోకిడి రాజయ్య మరణించారు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ వారి ఇరువురి పార్థివ దేహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పోచమల్లయ్య ,మోకిడి రాజయ్య, మృతుల పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే చిన్న రామయ్య పల్లి తూముల గంగాధర్ రావు ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారు చేసిన సేవలను స్మరించు కున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు సిహెచ్ రాజేశ్వర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి రవీందర్ గౌడ్ సోమరపు రాజయ్య బిల్లా వెంకట్ రెడ్డి ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## దళిత హక్కుల పోరాట సమితి 20వ వార్షికోత్సవం

**ఏఐటీయూసీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ**



**యైటింక్లైన్ కాలనీ,(జనంసాక్షి) అక్టోబర్ 22:** దళిత హక్కుల పోరాట సమితి (ఆఊఖా) స్థాపించి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గురువారం అర్జీ-2 ఏఐటీయూసీ కార్యాలయంలో ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి నాయకులు జెండా ఆవిష్కరణ చేపట్టారు.బ్రాంచ్ సహాయ కార్యదర్శి శ్యాంసన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి రాజారత్నం, అర్జీ-2 బ్రాంచ్ కార్యదర్శి గంధం సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సీనియర్ నాయకులు పేర్క మొగిలి జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి రాజారత్నం మాట్లాడుతూ, 2006 అక్టోబర్ 22న విశాఖపట్నంలో దళిత హక్కుల పోరాట సమితి స్థాపించబడిందని గుర్తు చేశారు. అప్పటి నుంచి దళితులు, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం సమితి నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం సాధించడంతో పాటు అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా సమితి తన ఉద్యమాలను కొనసాగిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బుర్ర తిరుపతి, సెగ్గం శంకర్, కొంకటి రాజయ్య, రెంటాల ఐలయ్య, చిలుముల మదనయ్య, తాళ్లపెల్లి సురేందర్, కల్వల శివకుమార్, సాకలి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజును పరామర్శించిన మంథని ఆర్డిఓ

**కమాన్ పూర్ అక్టోబర్ 22, జనంసాక్షి :** కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజును, వారి కుటుంబ సభ్యులను మంథని ఆర్డిఓ సురేష్, కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, మంథని ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న లు గురువారం పరామర్శించారు. బుధవారం వైనాల రాజు తండ్రి వైనాల సాంబయ్య మృతిచెందగా సాంబయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాంబయ్య కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. సాంబయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు. వారి వెంట కమ్మగోని చౌదరి గౌడ్, పర్శవేన మోహన్ యాదవ్, బొజ్జ సతీష్, సోప్పరి సంతోష్, భూస తిరుపతి, లల్లు తదితరులు పాల్గొన్నారు.



**సైదాపూర్‌లో స్థానిక నాయకులతో ఆత్మీయంగా ముచ్చటించిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**సైదాపూర్ అక్టోబర్ 22 (జనంసాక్షి)** సైదాపూర్ మండల కేంద్రంలోని శ్రీ రాజా రామ్ జీ టీ స్టాల్‌లో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు శ్రీ వొడితల సతీష్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి టీ తాగుతూ ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులను ఆప్యాయం గా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సైదాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి నాయకులను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ, పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సంబంధాలను కొనసాగించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సిహెచ్ రాజేశ్వర్ రడ్డి బి ఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి రవీందర్ గౌడ్ బి ఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు సోమరపు రాజయ్య బిల్లా వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

**అణగారిన వర్గాల ఆశాజ్యోతి.. ప్రజా వీరుడికి ఘన నివాళులు**



**శంకరపట్నం అక్టోబర్ 22 జనం సాక్షి:** తెలంగాణ ప్రజా చరిత్రలో పేదల పక్షాన నిలిచి, అన్యాయాన్ని ఎదిరించిన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలను శంకరపట్నం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ కూడలి వద్ద కేశవపట్నం గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.పండుగ సాయన్న 19వ శతాబ్దంలో నిజాం పాలన కొనసాగిన కాలంలో భూస్వాములు, దొరల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రజా వీరుడిగా జానపద చరిత్రలో గుర్తింపు పొందారు. మహబూబ్‌నగర్ ప్రాంతానికి చెందిన ఆయన పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచేవారని చారిత్రక కథనాలు పేర్కొంటున్నాయి. ధనవంతులు, భూస్వాముల నుంచి సంపదను స్వాధీనం చేసుకుని పేదలకు పంచేవారనే కథనాల నేపథ్యంలో ఆయనకు 'తెలంగాణ రాబిన్‌హుడ్' అనే పేరు ప్రాచుర్యంలోకి వచ్చింది. అన్యాయాన్ని ఎదిరించి, పేదల ఆకలి తీర్చేందుకు పోరాడిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పండుగ సాయన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలని, ఆయన ఆశయాలైన సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ విజయకుమార్, ముదిరాజ్ సంఘం నాయకులు గూళ్ల రాజు, గరిగే కోటి, పల్లె స్వరూప సర్పంచులు కొయ్యడ పరశురాములు పూదరి రాజు, నేదురు పవన్, వివిధ పార్టీల మండల అధ్యక్షులు బండారి తిరుపతి, గంట మహిపాల్, నాయకులు మోత్కూరి సమ్మయ్య, సముద్రాల సంపత్, అలివేలు సమ్మిరెడ్డి, రాసమల్ల శ్రీనివాస్, బొంగోని తిరుపతి, గొడిశాల తిరుపతి, తదితరులు పాల్గొని పండుగ సాయన్నకు ఘనంగా నివాళులర్పించారు.

## శిరిడి సాయి నూతన కమిటీ ఎన్నిక

**- కమిటీని అభినందించిన గట్టు నారాయణ గురూజీ**

**మంథని, అక్టోబర్ 22, జనంసాక్షి :** మంథని పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం నూతన కమిటీని నియమించారు. ఆలయ నూతన కమిటీ అధ్యక్షురాలుగా మహావాది జలజ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పనకంటి మురళీధర్ రావు, కోశాధికారిగా మహావాది సతీష్ కుమార్, భజన మండలి కన్వీనర్ గా సిద్ధాంత లక్ష్మి శ్రీనివాస్, కో కన్వీనర్ గా పద్మజా పురుషోత్తమరావు, సేవా కన్వీనర్ గా శ్యామల రమేష్, వద్లకొండ సత్యనారాయణ, ప్రచార కన్వీనర్ గా కడియాల రాజన్న, భువనగిరి రమేష్, ఆలయం అభివృద్ధి కమిటీ సభ్యులుగా సజ్జనపు శ్యాం, సాయిని కృష్ణమూర్తి నియమించినట్లు ఆలయ అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్ తెలిపారు. నూతన కమిటీ సభ్యులను శ్రీ సీతారామ సేవా సదన్ వ్యవస్థాపకులు గట్టు నారాయణ గురూజీ, సదన్ అధ్యక్షులు కె వి ఎల్ ఎన్ హరిబాబు అభినందించారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**కథలాపూర్ అక్టోబర్ 22 (జనం సాక్షి )** కథలాపూర్ మండలంలోని 19 గ్రామాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ పండగ ఎవరిదిబతుకమ్మ అంటే పూల పండుగ మాత్రమే కాదు? తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక! రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, ఆటపాటలతో ప్రకృతిని ఆరాధిస్తూ, మన సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప పండుగ మన బతుకమ్మ పండుగ.పూలలో ప్రకృతి అందం? పాటల్లో తెలంగాణ ఆత్మీయత ఆడపడుచుల నవ్వుల్లో ఆనంద బతుకమ్మలో మన తెలంగాణ సంస్కృతి వైభవం!ఆడపడుచుల ఒకరికొకరు గా గౌరమ్మను పెట్టుకొని ఆశీర్వాదాలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలి? ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలి వారు తెలియజేశారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



- ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు వెలకట్టలేనివి
- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో అక్టోబర్ 21(జనంసాక్షి)**
పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. బుధవారం పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డేను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణ లోని పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్,పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలకు భద్రత కల్పించడం, సమాజంలో శాంతిభద్రతలను కాపాడటం, విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవడంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదురైనా, కుటుంబాలకు దూరంగా ఉంటూ నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమయ్యే పోలీసు అధికారులు, సిబ్బంది సేవలు అభినందనీయమని తెలిపారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసు శాఖ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.పోలీసు అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పోలీసు శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అమరవీరుల కుటుంబాలకు సమాజం ఎల్లప్పుడూ అండగా నిలవాలని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ దేశ రక్షణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. విధి నిర్వహణలో ధైర్యం, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతతో పనిచేయడం ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది కర్తవ్యమని తెలిపారు.ప్రజల ఆస్తులు, ప్రాణాలను రక్షించడం, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల అరికట్టడం, మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యతలని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా పోలీసు శాఖను సంప్రదించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సత్వర న్యాయం, సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. పోలీసు శాఖపై ప్రజలకు నమ్మకం మరింత పెరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని కోరారు.
పోలీసు అమరవీరుల ఆశయాలు, త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, వారి సేవలను ఎల్లప్పుడూ స్మరించుకుంటూ ప్రజల రక్షణ కోసం అంకితభావంతో పనిచేయడమే వారికి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమము అనంతరం పోలీసు కుటుంబ సభ్యులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది మరియు అమర వీర పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



### కార్మిక గర్జనకు మద్దతు తెలిపిన

# కేటీఆర్‌కు టీబీజీకేఎస్ నాయకత్వం కృతజ్ఞతలు

**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి)అక్టోబర్ 22:**
సింగరేణిలో నెలకొన్న కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14వ తేదీన గోదావరిఖనిలో నిర్వహించిన కార్మిక గర్జన సభకు విచ్చేసి, కార్మికుల పోరాటానికి మద్దతు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు టీబీజీకేఎస్ నాయకత్వం కృతజ్ఞతలు తెలిపింది. టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్, అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. సింగరేణిలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చోటుచేసుకుంటున్నాయని వారు ఆరోపించిన అవినీతి, కార్మిక సమస్యలపై పోరాటానికి మద్దతు ప్రకటించి, సభను విజయవంతం చేయడంతో పాటు కార్మికుల్లో నైతిక స్థైర్యాన్ని పెంపొందించినందుకు కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం కృషి: కేటీఆర్**

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సింగరేణి కార్మికులపై ఉన్న ప్రేమతో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సమస్యలను పరిష్కరించిందని పేర్కొన్నారు. జాతీయ కార్మిక సంఘాల ద్వారా పెండింగ్‌లో ఉన్న 3,400 మంది డిపెండెంట్లకు ఒకేసారి ఉద్యోగాలు కల్పించడంతో పాటు, గత ప్రభుత్వాల హయాంలో కోల్పోయిన వారసత్వ ఉద్యోగాల స్థానంలో కారుణ్య నియామకాల ద్వారా సుమారు 16 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించినట్లు తెలిపారు. అలాగే కార్మికుల తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్య సదుపాయాలు కల్పించడం, ఇళ్లు నిర్మించుకునే కార్మికులకు రూ.10 లక్షల రుణంపై వడ్డీని తిరిగి చెల్లించడం, ఒక శాతం విద్యుత్ ఛార్జీలను రద్దు చేయడం, ఏసీ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతితో పాటు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించడం, రెండు అదనపు పీహెచ్‌డీలు మంజూరు చేయడం వంటి చర్యలు తీసుకున్నామని వివరించారు.
బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చూసుకుందని పేర్కొన్న కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులకు విఘాతం కలుగుతోందని, సింగరేణి సంస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారే పరిస్థితులు ఏర్పడుతున్నాయని విమర్శించారు. కార్మికుల హక్కులను కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. స్థానికంగా నెలకొన్న సమస్యలపై టీబీజీకేఎస్ నాయకత్వం కార్మికులను చైతన్యపరిచి, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఆర్జీ–2 నాయకుడు ఆయిలి శ్రీనివాస్, ఆర్జీ–3 ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య, కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు నూనె కొమరయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలు



**సైదాపూర్ అక్టోబర్ 22( జనంసాక్షి)**
తెలంగాణ రాబిన్ హుడ్ గా పిలువబడే "పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాల, పూలువేసి నివాళులు అర్పించి 174వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి మాట్లాడుతూ "దొరల దోపిడీని ఎదిరించి. పేదల ఆకలి తీర్చిన ఆపద్బాంధవుడు. అణగారిన వర్గాల హక్కులకై పోరాడిన బహుజన చైతన్య స్ఫూర్తి ప్రదాత. ప్రజావీరుడు "పండుగ సాయన్న ఆ వీరుడి జయంతి ఉత్సవాలలో పాల్గొనడం మన అందరి బాధ్యత" అని గుర్తు చేశారు. అనంతరం ఎస్ ఆర్ ఎస్ పి ఇందిరమ్మ వరద కాలువ పనులకు రూ. 251.951 కోట్లతో కీలక ముందడుగు వేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడు కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు అలాగే రూ. 211.172 కోట్లతో ప్యాకేజీ–3 పనులకు పరిపాలనా ఆమోదం, మరో రూ. 40.779 కోట్లతో ప్రధాన కాలువల్లో సిసి లైనింగ్, అదనపు నిర్మాణాల పనులకు టెండర్ల కు అనుమతి లభించిందని తద్వారా సైదాపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతుల చివరి ఆయకట్టు వరకు సాగునీరు అంది మేలు జరగనుందని మండల అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా, మండల నాయకులు, వెన్నంపల్లి సహకార సంఘం అధ్యక్షులు పంతంగి రవీందర్ గౌడ్ సైదాపూర్ సహకార సంఘం అధ్యక్షులు కొత్త తిరుపతిరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండాల శ్రీనివాస్ మిట్టపల్లి కిష్టయ్య మండలంలోని గ్రామాల అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, బ్లాక్ కాంగ్రెస్, మార్కెట్ కమిటీ మరియు సొసైటీ డైరెక్టర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఎస్సీ సెల్, ఎస్టీసెల్, బీసీసెల్, మైనారిటీ సెల్, కిసాన్ సెల్, మహిళా కాంగ్రెస్, సోషల్ మీడియా విభాగాల నాయకులు, ముదిరాజ్ సంఘ నాయకులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు వేణుకు కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం

### చిగురుమామిడికి పేరు తేవడం గర్వకారణం



**చిగురుమామిడి అక్టోబర్ 22 (జనంసాక్షి):**
జాతీయ స్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో రాణిస్తున్న చిగురుమామిడి గ్రామానికి చెందిన విద్యార్థి జిల్లెల్ల వేణు (14)ను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన 45వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో వేణు తెలంగాణ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి ప్రతిభ చాటాడు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రజా ప్రభుత్వం, మంత్రి పొన్నం ప్రభాకర్ క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. భవిష్యత్తులో వేణు అంతర్జాతీయ స్థాయిలో రాణించి హుస్నాబాద్ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలానికి మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందె సురేష్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ చిట్టుమల్ల రవీందర్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు మర్క రాజ్ కుమార్ గౌడ్, డీసీసీ కార్యదర్శులు బుదుకొల దేవేందర్ రెడ్డి, సాంబారి బాబు, సర్పంచ్ లు ఆకవరం భవాని శివప్రసాద్, అలువాల శంకర్, సింగిల్ విండో డైరెక్టర్ పోటు మల్లారెడ్డి, నాయకులు సిరవేణి సంపత్, తేలు వెంకన్న, పీఏ మల్లారెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిల్లెల్ల రమేష్, వివిధ గ్రామాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉట్ పెల్లి గ్రామం కి చెందిన ఆరుగురుపై అట్రాసిటీ కేసు నమోదు

**కథలాపూర్ అక్టోబర్ 22 (జనంసాక్షి)**

కథలాపూర్ మండలంలోని ఊట్ పెల్లి గ్రామంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కాగా గురువారం డిఎస్పి రాములు సంఘటన స్థలాన్ని పరిశీలించి,ఉటుపెల్లి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు మాదిగ సంఘం వద్దకు వచ్చి అల్లరి చేసి అదేవిధంగా పటాకులు పేల్చి, అల్లరి చేయడంతో వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఆరుగురు పై కేసు నమోదు చేయడం జరిగింది. డి.ఎస్పి రాములు మరియు కోరుట్ల సి ఐ.తిరుపతి కథలాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది.

## బిజెపి కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గం

## బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 22 (జనంసాక్షి):**

భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం గురువారం రోజున జిల్లా శాఖ కార్యవర్గ ప్రకటన విడుదల చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు గా గుర్రాల వెంకట్ రెడ్డి,బింగి వేణు ఎర్రబెల్లి సంపత్ రావు, దురిశెట్టి సంపత్ ,సిహెచ్. నరసింహరాజు గాజుల స్వప్న , జిల్లా ప్రధాన కార్యదర్శులు గా గుజ్జ శ్రీనివాస్ రావు, మాడ వెంకట్ రెడ్డి కానుమల్ల గణపతి, జిల్లా కార్యదర్శులు గా గుంజేటి శివ కుమార్ ,కోల అశోక్ , సంపెల్లి సంపత్ రావు, చేపూరి సత్యం గౌడ్,ధాడి సునీత, రెడ్డవేని రాజు, జిల్లా కార్యాలయ కార్యదర్శి గా కాడార్ల విమల్ కుమార్, జిల్లా ఐటీ కన్వీనర్ అన్నాజి వినీత్ కుమార్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గొడుగు వినోద్ కుమార్ ల నియామకం జరిగింది. జిల్లాలో భారతీయ జనతా పార్టీ నీ క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి, కేంద్రంలోని మోదీ ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలను, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి నూతన జిల్లా కార్య వర్గం తగిన కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం సూచించారు.

## 3 కిలోవాట్ సోలార్ రుణ దరఖాస్తు వెరిఫికేషన్‌లో జాప్యం ఎందుకు

### సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కరీంనగర్ బ్రాంచ్ అధికారుల తీరుపై సోలార్ వేండర్ అసంతృపి




**కరీంనగర్,క్రైమ్ అక్టోబర్ 22 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న ఒక వినియోగ దారుడు తన ఇంటిపై 3 కిలోవాట్ సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన రుణం కోసం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కరీంనగర్ బ్రాంచ్‌లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ, దరఖాస్తు వెరిఫికేషన్ ప్రక్రియలో జాప్యం జరుగుతోందని సూర్యోదయ ఎంటర్ప్రైజెస్ ప్రతినిధులు తెలిపారు. దరఖాస్తు సమర్పించి దాదాపు 20 రోజులు గడుస్తున్నా, వెరిఫికేషన్ ఎప్పుడు పూర్తవుతుందనే విషయంపై స్పష్టత లభించడం లేదని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై బ్యాంకును సంప్రదించి వినియోగదారుడి సోలార్ రుణ దరఖాస్తు వెరిఫికేషన్ ఎప్పుడు జరుగుతుందని అడిగినప్పుడు, బ్యాంకులో సిబ్బంది కొరత ఉందని, తనకు బదిలీ అవుతోందని సంబంధిత సిబ్బంది తెలిపినట్లు సూర్యోదయ ఎంటర్ప్రైజెస్ ప్రతినిధులు వెల్లడించారు. సిబ్బంది కొరత, బదిలీ వంటి కారణాలతో వినియోగదారుడి దరఖాస్తు ప్రక్రియ ఆలస్యం కావడం వల్ల వినియోగదారుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాల ద్వారా అర్హులైన వినియోగదారులు సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకులు అవసరమైన మార్గదర్శకత్వం, సహకారం అందించాలని కోరారు.సంబంధిత బ్యాంకు ఉన్నతాధికారులు ఈ విషయంపై స్పందించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తు స్థితిని పరిశీలించి, వెరిఫికేషన్ ప్రక్రియను నిబంధనల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని సూర్యోదయ ఎంటర్ప్రైజెస్ కోరింది. అలాగే, వినియోగదారుడికి దరఖాస్తు పురోగతిపై స్పష్టమైన సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసింది.

# చిగురుమామిడిలో ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

### సాయన్న జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నంకు ముదిరాజ్ సంఘం కృతజ్ఞతలు



**చిగురుమామిడి అక్టోబర్ 22(జనంసాక్షి):** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,పేద ప్రజల ఆరాధ్య నాయకుడు పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను చిగురుమామిడి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పెసరి రాజేశం ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు పండుగ సాయన్న అని కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను, సమాజానికి చేసిన సేవలను ఈ తరం ప్రజలకు వివరించారు.ముదిరాజ్ బిడ్డ అయిన పండుగ సాయన్నను గుర్తించి, ఆయన జయంతి వేడుకలను ప్రభుత్వ పరంగా అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ముదిరాజ్ సంఘం తరఫున వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్,సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్,సర్పంచ్ లు ఆకవరం భవాని శివప్రసాద్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,సర్పంచ్ లు గుల్ల రజిత రాజు, సన్నీల్ల కవిత వెంకటేష్, అలువాల శంకర్, అల్లెపు సంపత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు బదుకోలు దేవేందర్ రెడ్డి,సాంబారి బాబు, సింగిల్ విండో డైరెక్టర్ పోటు మల్లారెడ్డి,గుల్ల కొమురయ్య,మాజీఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు చెరుకు సంజీవ్,గట్టు శ్రీనివాస్,జక్కుల బాబు,గందె సంతోష్,గుళ్ల బాలయ్య, మామిడి సంపత్, ఏంద్రా నారాయణ,రెడ్డి మల్లయ్య, చిగురుమామిడి కుల పెద్దమనిషి చెరుకు చిన్నసమయ్య,ఉపాధ్యక్షులు పొగాకుల రమేష్,కార్యదర్శి గూడ సతీష్,నవాబుపేట కులం పెద్దమనిషి గుళ్ళ కనకయ్య,పెసరి మల్లయ్య, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ జిల్లేల రమేష్, ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గట్టు ప్రశాంత్,పూల లచ్చిరెడ్డి,కవ్వంపల్లి సంజీవ్, కాత తిరుపతి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కనకయ్య,ఎనగందుల లక్ష్మణ్,కానవేణి శివకుమార్, తేలు వెంకన్న,వంటకాల సంపత్ రెడ్డి,పీచు మల్లారెడ్డి,నాయకులు సిరవేణి సంపత్, దెంచనోజు చంద్రశేఖర్,తిరుపతి రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు బరిగెల సదానందం,చెరుకు రాజయ్య, మల్లం సతీష్,మల్లం అనంతరాములు, బాలయ్య కుమారస్వామి, సదానందం,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రుద్రంగిలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

### ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రుద్రంగి, అక్టోబర్ 22 (జనంసాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో గురువారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.ముందుగా మహిళలు తంగేడు, గునుగు, చామంతి, బంతి తదితర రకరకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు. అనంతరం మహిళ లందరూ వలయాకారంలో నిలబడి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ డీజే సౌండ్స్ ముత్యాలతో, ఆటపాటలతో సందడి చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని,ఆడబిడ్డల ఆత్మగౌరవానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగను అధికారిక పండుగగా నిర్వహిస్తూ మహిళలకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళ లందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.చివరగా మహిళలందరూ బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేసి వేడుకలను ముగించారు. గ్రామ పాలకవర్గం సర్పంచ్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఏర్పాట్లను ఘనంగా ఏర్పాటు చేశారు. ఇటీవల మేజర్ గ్రామపంచాయతీ రుద్రంగికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాలుగు బతుకమ్మ తేప్పలకు నిధులు కేటాయించి ప్రారంభం చేశారు. దీంతో మహిళలకు బతుకమ్మలను సాగనంపుటకు సులభమైన మార్గం లభించిందని మహిళలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## కథలాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమారు

**కథలాపూర్, అక్టోబర్ 22(జనం సాక్షి )**

జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ గురువారం రోజు కథలాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, నిర్వహిస్తున్న రికార్డులను, వివిధ కేసులకు సంబంధించిన ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందికి విధుల నిర్వహణ, కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై తగిన సలహాలు, సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కొమ్ము తిరుపతి, కథలాపూర్ ఎస్సై రవికిరణ్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## వంశీక ను శాలువాతో ఘనంగా సన్మానించిన కలెక్టర్

**ముస్తాబాద్ అక్టోబర్ 22 (జనంసాక్షి)**

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామని కి చెందిన గూడెపు వంశీక నామపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగత చదువుతుంది, రాష్ట్రస్థాయిలో అండర్17బాలికలక్రికెట్టోర్నమెంట్ లో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో నవంబర్ లో జమ్మూకాశ్మీర్ లో జరుగబోయే క్రికెట్ మ్యాచ్ కి ఎంపిక అయినా సందర్భంగా కలెక్టర్ వంశిక ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కలువడం జరిగింది, అమ్మాయిని అమ్మాయికి అందిస్తూ ఇంకా పై స్థాయికి పోవడానికి అన్నివిదాల సహకారం అందిస్తాం అని బాలికలు చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలని అందుకు ప్రభుత్వం ద్వారా ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి స్టడీ డైరెక్టర్ జిల్లా వెంకటస్వామి,మాజీ సర్పంచ్ గాడిచర్ల దేవయ్య, ముదిరాజ్ అధ్యక్షులు చుక్కాలరాం, డీఎఫ్సి చైర్మన్ చేపూరి రామచంద్రం, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అలైబలైని విజయవంతం చేయండి

## - సమరసత సాధనకు అలాయి బలాయి



**గోదావరిఖని, జనంసాక్షి :** ఈనెల 25న జరిగే అలై బలై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవస్థాపక చైర్మన్, సామాజిక ఐక్యవేదిక కన్వీనర్ కేతన్ వెంకటరమణ అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సమాజంలోని అంతరాలను అధిగమించటానికి, ఆత్మీయ సోదర భావం పెంపొందించుటకు, కులమతాలకు అతీతంగా, మనమంతా ఒకటే అనే భావనను కల్పించడానికి అలై బలై కార్యక్రమాన్ని, దసరా సందర్భాన్ని పురస్కరించుకొని 2013 నుండి 14 సంవత్సరాలుగా గోదావరిఖనిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజంలో సమరసతను సాధించడం ద్వారా దేశ ఐక్యతకు, సమగ్రతకు పాటుపడిన వాళ్ళమవుతామని అన్నారు. ఈనెల 25వ తేదీన ఆదివారం ఉదయం 11 గంటల నుండి ప్రారంభమవుతుందని నగరంలోని 50 కి పైగా వివిధ కుల సంఘాల ప్రతినిధులు దాదాపుగా వెయ్యి మందితో ఈ కార్యక్రమము నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వంటకాలు ఉంటాయన్నారు. కాల్చుతలకాయ కూర, బగారా, పాయసూపు, బోటి కూర, దాల్చా నల్ల పై, కోడికూర,మక్కజొన్న గట్కా, జొన్న గట్కా, రాగిసంకటి, మక్కగారెలు,పెసరుగారెలు, బబ్బెర గారెలు, గోధుమ రొట్టె, జొన్న రొట్టె, సర్వ పిండి, జొన్న అంబలి, రాగిజావా, బబ్బరగుడాలు, శనిగగుడాలు ఎల్లిపాయమిరం, పూర్వపు తెలంగాణ వంటకాలను వడ్డించనున్నామని తెలిపారు.ఆహ్వాన సమితి అధ్యక్షులు ముడతనపల్లి సారయ్య మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఈ సంవత్సరం ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, కరీంనగర్ గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి హాజరై మార్గదర్శనం చేయనున్నారని అన్నారు. నగరంలోని వివిధ రాజకీయ పక్షాలు, కార్మిక సంఘాల నాయకులను, అన్ని అన్ని డివిజన్ల కార్పొరేటర్ లను ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నామని, నగరంలోని వివిధ కుల సంఘాల ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో స్వాతం వెంకటరమణ, ముడతనపల్లి సారయ్య, ఆహ్వాన సమితి ప్రధాన కార్యదర్శి రెడ్డి భాస్కర్, ముఖ్య సలహాదారు బండారి రాజమల్లు, ఆహ్వాన సమితి ఆఫీస్ బేరర్స్ సబ్బు మల్లయ్య, బూడిద మహేందర్, రామ్మెంకి శ్రీనివాస్, దెబ్బెట కమలాకర్, అంశాల వీరేశం, జనగామ సాగర్, దుబాసి బొందయ్య, కొండ కుమార్, జంగం సమ్మయ్య, మాటేటి సతీష్, ఆర్ఎస్ మూర్తి, శనిగరం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు



**ముస్తాబాద్ అక్టోబర్ 22 (జనంసాక్షి)** తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరొందిన పండుగ సాయన్న 174వ జయంతి వేడుకల్లో ప్రజాప్రతినిధులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న పోరాటం, పేద ప్రజల కోసం ఆయన చేసిన సేవలను గురించి క్లుప్తంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చిగురు నరేష్, దుబ్బాక సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవరాజ్, చికోడు గ్రామ సర్పంచ్ బొమ్మిన ఆంజనేయులు, నందన్ రావు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గోదావరి బ్రిడ్జి వద్ద దుర్గామాత విగ్రహాల నిమజ్జన బందోబస్తును పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్..



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరి బ్రిడ్జి వద్ద దుర్గామాత విగ్రహాల నిమజ్జనం సందర్భంగా చేపట్టిన భద్రతా ఏర్పాట్లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్‌తో కలిసి బుధవారం అర్ధరాత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించి, బందోబస్తు విధులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించాలని సంబంధిత అధికారులకు సూచించారు. బందోబస్తు నిర్వహణలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

## నానమ్మ, తాతల జ్ఞాపకార్థం సిమెంట్ బెంచీల ఏర్పాటు



**ఇల్లంతకుంట, అక్టోబర్ 22 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట గ్రామానికి చెందిన గడ్డమీది రాజనర్సు-అగవ్వల కుమారులు గడ్డమీది మల్లయ్య, రాములు, అంజయ్య, నారాయణ కుటుంబ సభ్యులు తమ నానమ్మ, తాతల జ్ఞాపకార్థం రూ.35 వేల వ్యయంతో పది సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. రహీంఖాన్‌పేట గ్రామ బస్టాండ్‌తో పాటు ఎర్రనర్సిపల్లి బస్టాండ్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం ఈ బెంచీలను ఏర్పాటు చేశారు. బస్టాండ్ల వద్ద వేచి ఉండే ప్రయాణికులకు ఈ బెంచీలు ఉపయోగపడనున్నాయి. సామాజిక బాధ్యతతో ప్రయాణికుల సౌకర్యార్థం బెంచీలు ఏర్పాటు చేసిన కుటుంబ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు ను పరామర్శించిన డీసీపీ, ఏసీపీ

**కమాన్‌పూర్, అక్టోబర్ 22, జనంసాక్షి:** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు తండ్రి వైనాల సాంబయ్య అనారోగ్యంతో మృతిచెందగా, గురువారం పెద్దపల్లి డీసీపీ రాంరెడ్డి నాయక్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాంబయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ నక్క ప్రసాద్‌రావు, కమాన్‌పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్, జిల్లా అధికార ప్రతినిధి బండా రమేష్‌రెడ్డి, జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, ఏఎంసీ డైరెక్టర్ దాసరి గట్టయ్య, మండల ఉపాధ్యక్షుడు భద్రపు శంకర్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, దేవస్థాన డైరెక్టర్లు, వార్డు సభ్యులు సాంబయ్యకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



## గ్రామ పంచాయతీ అభివృద్ధిపై శిక్షణకు హాజరైన పొత్తూరు సర్పంచ్ అశ్విని

**ఇల్లంతకుంట, అక్టోబర్ 22 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీల అభివృద్ధి, గ్రామ సభల నిర్వహణ తదితర అంశాలపై హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పొత్తూరు గ్రామ సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ హాజరయ్యారు.గ్రామ పంచాయతీల అభివృద్ధి, గ్రామ సభల నిర్వహణ, స్థానిక పాలనలో సర్పంచ్‌ల బాధ్యతలు తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి ముగ్గురు సర్పంచ్‌లు ఎంపికయ్యారు. వారిలో ఇటీవల ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న మల్లారం సర్పంచ్ సంగం అర్పిత రెడ్డి, మార్తన్నపేట సర్పంచ్ గ్యాదపాక దీపిక, పొత్తూరు సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉట్ పెల్లి గ్రామం కి చెందిన ఆరుగురుపై అట్రాసిటీ కేసు నమోదు



**కథలాపూర్ అక్టోబర్ 22 (జనంసాక్షి)** కథలాపూర్ మండలంలోని ఊట్ పెల్లి గ్రామంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కాగా గురువారం డిఎస్పి రాములు సంఘటన స్థలాన్ని పరిశీలించి,ఉటుపెల్లి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు మాదిగ సంఘం వద్దకు వచ్చి అల్లరి చేసి అదేవిధంగా పటాకులు పేల్చి, అల్లరి చేయడంతో వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఆరుగురు పై కేసు నమోదు చేయడం జరిగింది. డి.ఎస్పి రాములు మరియు కోరుట్ల సి ఐ.తిరుపతి కథలాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది.

# రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడాలి

**రైతు వేదికలో ఖేతి బచావో అభియాన్ శిక్షణ కార్యక్రమం**

**కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి**



**జమ్మికుంట, అక్టోబర్ 22 (జనంసాక్షి):** ఖేతి బచావో అభియాన్ శిక్షణ-కపాస్ కాంతి యాప్ ద్వారా పత్తి కొనుగోలు కార్యక్రమాలను ప్రత్యేక రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గురువారం సెక్రటేరియట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలోని 45 రైతువేదికలలో ప్రసారం చేయగా జమ్మికుంట మండలంలోని ఆబాది జమ్మికుంట రైతువేదిక నుండి అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఖేతి బచావో అభియాన్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లాలో అదనపు కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.పూర్వ కాలంలో వర్షాభావ పరిస్థితులు ఎదురైన సందర్భంలో కరువులు ఏర్పడి సరిపడ ఆహారం దొరక్క ఇక్కట్లు పడ్డ తరుణంలో ఎం ఎస్ స్వామినాథన్ భారత దేశంలో అధిక దిగుబడిని ఇచ్చే వంగడాలను అందిస్తూ,రసాయన ఎరువుల వాడకం ద్వారా హరిత విప్లవం ఫలాలను మనకు అందించడం జరిగిందని తెలిపారు.ఇప్పుడు భారత దేశం ఆహార ధాన్యాలను పండించడంలో స్వయం సమృద్ధి సాధించినందున రసాయన ఎరువుల వాడకాన్ని క్రమేపీ తగ్గిస్తూ,సమగ్ర ఎరువుల యాజమాన్యం పాటిస్తూ ఆరోగ్యకరమైన పంట దిగుబడులను పొందాలని సూచించారు.ప్రస్తుత ఎల్నినో పరిస్థితులలో హైడల్ పవర్ ఉత్పత్తి పూర్తి స్థాయిలో తగ్గినందున రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా వరి పంటను సాధ్యమైనంత తగ్గించాలని కోరారు.నీటి వసతి ఉన్న రైతులు వీలైనంత వరకు పెసర,మినుము, కుసుమ, నువ్వులు,పొద్దుతిరుగుడు, మంచి శనగ, బుడ్డ శనగ, మొక్క జొన్న పంటలను ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయాలని తెలిపారు.అలాగే జిల్లా వ్యవసాయ అధికారి బి.చత్రు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు రైతులు ఎప్పటికప్పుడు పాటించాలని కోరారు.పెసర, మినుము, కుసుమ,మొక్క జొన్న, మంచి శనగ, పొద్దు తిరుగుడు, వేరు శనగ విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని రైతు రిజిష్ట్రీ చేసుకున్న రైతులకు ఇట్టి విత్తనాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.జిల్లా మార్కెటింగ్ అధికారి షాబుద్దీన్ మాట్లాడుతూ పంట దిగుబడుల కొనుగోలులో మార్కెటింగ్ శాఖ రైతులకు అందుబాటులో ఉండి ఎం ఎస్ పి కొనుగోలు కొరకు సన్నద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ప్రస్తుతం ఓపెన్ మార్కెట్ లో పత్తి ధర ఎం ఎస్ పి కన్న ఎక్కువ ఉందని తరువాతి రోజులలో రేట్ తగ్గిన సందర్భంలో సి సి ఐ వారికి అమ్మవచ్చని తెలిపారు.కృషి విజ్ఞాన కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూమి ఆరోగ్యం మనిషి ఆరోగ్యం లాగే చాలా ప్రధానమైనది,ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు కొరకు రైతులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంట అమ్మకాల కొరకు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని,రైతులు తక్కువ ధరకు తమ దిగుబడులను అమ్ముకుండా,నాణ్యమైన దిగుబడులను ఏఎంసి లోఎం ఎస్ పి ధరకు అమ్ముకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సహాయ వ్యవసాయ సంచాలకులు గుండా సునీత,వ్యవసాయ మార్కెట్ కమిటీ సీనియర్ సెక్రటరీ మల్లేష్,మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్,సెక్రటరీ రాజా,వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్,సాయి కుమార్,అచ్యుత్, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వే ప్రారంభం

◆ఇంటింటా కుష్టు వ్యాధి లక్షణాల గుర్తింపునకు ప్రత్యేక సర్వే

◆తొలి దశలో గుర్తిస్తే కుష్టు వ్యాధి పూర్తిగా నయం: డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రాజశ్రీ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 జనంసాక్షి** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లాలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కోసం ప్రత్యేక సర్వే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రారంభించింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజశ్రీ స్థానిక అర్సపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కల్పించిన అనంతరం రైల్వే స్టేషన్ వద్ద సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ కుష్టు వ్యాధి ఎవరికైనా సోకే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ తమ శరీరంపై కనిపించే మార్పులను గమనించాలని సూచించారు. శరీరంపై స్పర్శ కోల్పోయిన, నొప్పి లేని తెల్లటి, రాగి లేదా ఎరుపు రంగు మచ్చలు కనిపించినా, నరాలు లావుగా మారినా, చేతులు, పాదాల్లో స్పర్శ తగ్గినా వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కుష్టు వ్యాధి మైకోబాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని, ఈ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే అంగవైకల్యాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. కుష్టు వ్యాధికి అవసరమైన బహుళ ఔషధ చికిత్స అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. చికిత్సతో వ్యాధి నయమవుతుందని, వ్యాధి నుంచి కోలుకున్న వారికి పునరావాసం కల్పించి సమాజంలో గౌరవప్రదమైన జీవితం అందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ఈ నెల నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు ఇంటింటా సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 21 లక్షల 43 వేల జనాభా, 4,73,398 గృహాలు ఉన్నాయని వివరించారు. మొత్తం 1,129 ఆశా బృందాలు ఇంటింటికీ వెళ్లి కుష్టు వ్యాధి లక్షణాలను గుర్తించనున్నాయని, వీరి పనితీరును 235 మంది పర్యవేక్షక సిబ్బంది పర్యవేక్షిస్తారని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 37 ప్రాథమిక, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 275 ఉప ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం గుర్తించిన కుష్టు వ్యాధిగ్రస్తుల వివరాలను నమోదు చేసి, వారికి అవసరమైన చికిత్స అందిస్తామని డీఎంహెచ్ఓ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డివిజన్ ఉప వైద్యాధికారి డాక్టర్ సికందర్ నాయక్, డీఎన్ఎంఓ డాక్టర్ భార్గవి జోషి, అర్సపల్లి పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అజ్మతున్నీసా, డాక్టర్ చంద్రకళ, పీఎంఓ రూప, డీహెచ్ఈ ఘన్‌పూర్ వెంకటేశ్వర్లు, సీహెచ్ఓ నాగరాజు, ఆశా కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి ఫ్యాక్టరీలో ఘనంగా బాయిలర్ పూజలు

ఈ నెలాఖరులో చెరుకు క్రషింగ్ ప్రారంభం.. 4.25 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు క్రషింగ్ లక్ష్యం



**నిజాంసాగర్, అక్టోబర్ 22 (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మాగి గ్రామంలోని గాయత్రి ఫ్యాక్టరీలో 2026?27 సీజన్ చెరుకు క్రషింగ్ ప్రారంభానికి సంబంధించి గురువారం బాయిలర్ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఫ్యాక్టరీ ఎండీ సరితారెడ్డి, సందీప్‌రెడ్డి దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమాన్యం మాట్లాడుతూ ఈ నెలాఖరు నాటికి చెరుకు క్రషింగ్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. ఈ సీజన్‌లో 4.25 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకును క్రషింగ్ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. చెరుకు సరఫరా చేసే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించింది. క్రషింగ్ సీజన్ విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రావు, కేన్ మేనేజర్ వెంగల్‌రెడ్డి, సీజీఎం మాలకొండయ్య, శ్రీనాథ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, గోవింద్, చంద్రశేఖర్‌తో పాటు ఫ్యాక్టరీ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## హన్మాజీపల్లిలో కాంగ్రెస్ గ్రామ కమిటీ నియామక పత్రాల అందజేత



**గన్నేరువరం, అక్టోబర్ 22 (జనంసాక్షి):** గన్నేరువరం మండలం హన్మాజీపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ నియామక పత్రాల అందజేత కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు అమ్మిగల సంపత్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేశారు. నూతనంగా నియమితులైన వారు: ఉపాధ్యక్షులుగా అన్మాసుల రవీందర్ రెడ్డి, కేశవేణి రాజు, ప్రధాన కార్యదర్శిగా గూడ రవీందర్ రెడ్డి, ఎం.డి. రజాక్, కార్యదర్శిగా వంగ సదానందం, యువసేన గ్రామ అధ్యక్షునిగా దాసరి చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా రేగుల శివ గణేష్ లు నియామకమయ్యారు. ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షుడు అమ్మిగల సంపత్ మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కమిటీ నియామకానికి సహకరించిన మానకొండూర్ నియోజవర్గ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణకి, గన్నేరువరం మండల శాఖ అధ్యక్షుడు బొడ్డు సునీల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గట్టు నాగయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైభవంగా దుర్గామాత నిమజ్జనం

**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 21 (జనంసాక్షి):** మండలంలోని శివాపూర్ గ్రామంలో బుధవారం దేవి నవరాత్రుల ముగింపు సందర్భంగా దుర్గామాత నిమజ్జనోత్సవం వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధులలో సాగిన అమ్మవారి శోభయాత్రను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారి ప్రత్యేక అలంకరణ, పూజ కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. డప్పు చప్పులతో కూడిన నృత్యాలతో ఆ ప్రాంతమంతా భక్తి భావంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉత్తమ్ రావ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ శుభవార్త

ఆన్‌లైన్‌లో టికెట్ బుకింగ్ సదుపాయం వినియోగించుకోండి

ప్రయాణికులకు సూచించిన నిజామాబాద్ రీజినల్ మేనేజర్ కృష్ణమూర్తి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 జనంసాక్షి:** గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు, నగరాల నుంచి తిరిగి గ్రామాలకు ప్రయాణించే ప్రజలు టీజీఎస్ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ రీజినల్ మేనేజర్ ఎస్.వి.జి. కృష్ణమూర్తి సూచించారు. ప్రయాణికులు తమ ప్రయాణాలను సులభంగా, సౌకర్యవంతంగా ప్లాన్ చేసుకునేందుకు టీజీఎస్ఆర్టీసీ ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. ప్రయాణికులు www.tgsrtcbus.in వెబ్‌సైట్ ద్వారా అందుబాటులో ఉన్న బస్సు సర్వీసుల వివరాలను తెలుసుకోవడంతో పాటు ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ముందుగానే టికెట్లు బుక్ చేసుకోవడం ద్వారా ప్రయాణాన్ని మరింత సులభతరం చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలు టీజీఎస్ఆర్టీసీ అందిస్తున్న బస్సు సేవలను వినియోగించుకుని సురక్షితంగా, సౌకర్యవంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని రీజినల్ మేనేజర్ కృష్ణమూర్తి కోరారు.

## తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా జాయింట్ సెక్రటరీగా గాలిపెల్లి రత్నాకర్ చారి



**గన్నేరువరం, అక్టోబర్ 22 (జనంసాక్షి):** గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు గాలిపెల్లి రత్నాకర్ చారి కి తెలంగాణ రక్షణ సేనలో అత్యంత కీలక పదవి దక్కింది. గతంలో జాగృతిలో కరీంనగర్ జిల్లా పీఆర్ఓ గా విశేష సేవలు అందించిన రత్నాకర్ చారి, చాలా కాలం నుండి పార్టీకి, కల్వకుంట్ల కవిత నాయకత్వానికి నమ్మకమైన సైనికుడిగా ఉంటూ వివిధ పదవులను సమర్థవంతంగా నిర్వహించారు. ఆయన నిబద్ధత, అనుభవం మరియు ప్రజల్లో ఉన్న పట్టును గుర్తించిన తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర చీఫ్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆయనపై పూర్తి నమ్మకంతో కరీంనగర్ జిల్లా జాయింట్ సెక్రటరీ బాధ్యతలను అప్పగించారు. ఈ నియామకం పట్ల జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రక్షణ సేన, జాగృతి శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గన్నేరువరం మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి రత్నాకర్ చారి కి శుభాకాంక్షలు తెలిపారు. తనకు ఈ ఉన్నత అవకాశం కల్పించిన కవితమ్మకు, జిల్లా పార్టీ అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ కి, పార్లమెంట్ ఇంచార్జులు, నియోజకవర్గ ఇన్చార్జిలకు జిల్లా నాయకులకు రత్నాకర్ చారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## మండల కేంద్రంలో వైభవంగా దుర్గామాత నిమజ్జనం వేడుకలు



**చిగురుమామిడి అక్టోబర్ 21(జనంసాక్షి):** చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ప్రతిష్టించిన దుర్గామాత నిమజ్జన కార్యక్రమాన్ని యువత బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ అకవరం భవాని శివప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి రాజు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, వార్డు సభ్యులు చెరుకు చిన్న సమ్మయ్య, బూరుగు లావణ్య శ్రీకాంత్, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా నిర్వహించారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా చిట్టీలు తీయించి, విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చకిలం శ్రీనివాస్, అధ్యక్షులు కాశబోయిన రాజు, ప్రధాన కార్యదర్శి పెనుకుల తిరుపతి, ఉపాధ్యక్షులు గుడుగుల ఆంజనేయులు, కమిలికారి శ్యాంసుందర్, కోశాధికారి వడ్లూరి నరేష్, కార్యవర్గ సభ్యులు మిలుగుల శ్రీనివాస్, అనువోజు చిరంజీవి, ముక్కెర సదానందం, మినుగుల నరసింహులు, పొగాకుల రమేష్, పెనుకుల శ్రీనివాస్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

## రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ సంచాలకుడు డాక్టర్ రాజేశం సందర్శన



**భిక్కనూరు అక్టోబర్ 22 (జనంసాక్షి)** భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ రాజేశం, జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సమాచార విభాగం నిపుణులు రాజీవ్ రంజాన్ తివారి కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో గర్భిణీ స్త్రీలకు హెచ్ఐవి, సిఫిలిస్ పరీక్షలు ఏవిధంగా నిర్వహిస్తున్నారు అంశాన్ని పరిశీలించింది. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఎలాంటి చికిత్స అందిస్తున్నారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత చికిత్స కేంద్రాలకు ఏవిధంగా పంపిస్తున్నారు అనే వివరాలను వైద్య బృందం అడిగి తెలుసుకుంది. వ్యాధి నిర్ధారణ అయినవారికి సకాలంలో చికిత్స అందించడం అవసరమైన వైద్యసేవల కోసం సంబంధిత కేంద్రలకు పంపించడం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి పలు సూచనలు చేస్తూ గర్భిణీ స్త్రీలకు అవసరమైన పరీక్షలు సకాలంలో నిర్వహించి వ్యాధులు ఉన్నట్లు నిర్ధారణ అయిన వారికి తగిన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య బృందం సూచించింది. ఈ క్రమంలో భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యమిమా, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ సిబ్బంది సతీష్, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్



నియంత్రణ సంస్థ ప్రతినిధులు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి

### యాజమాన్య హక్కులు కల్పించాలి: రవీందర్

**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 22 (జనంసాక్షి):** అసైన్మెంట్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సర్వగల్ల రవీందర్ కోరారు. గురువారం పెద్ద కొడప్గల్ తహశీల్దార్ రాజశేఖర్ కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం ప్రకటించిన హామీలను అమలుచేసి దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మాదిగలకు తగిన ప్రాధాన్యత, ప్రత్యేక కోట కల్పించాలని విజ్ఞప్తి చేశారు. స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బలరామ్, యువసేన జిల్లా అధ్యక్షులు రాజు, పిరయ్య, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పంటలకు ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలి

○రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
○బీఆర్ఎస్ నాయకుల డిమాండ్..
మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వరరావు

**సదాశివనగర్, అక్టోబర్ 22 (జనంసాక్షి):** ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేల చొప్పున తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సదాశివనగర్ మండలం పద్మాజివాడి చౌరస్తాలో ఆయన ఈ డిమాండ్ను వినిపించారు. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు, మరోవైపు ప్రభుత్వం విధిస్తున్న విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి సదాశివనగర్ మండల పరిధిలో ఇప్పటికే వందల ఎకరాల్లో వరి పంట ఎండిపోగా, పత్తి పంటలు సైతం నీరు అందక వాడిపోతున్నాయని పేర్కొన్నారు. అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులు దిగుబడి చేతికందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

**విద్యుత్ కోతలతో రైతులకు కష్టాలు**

పంటలకు సకాలంలో నీరందించేందుకు విద్యుత్ సరఫరా కీలకమని, అయితే విద్యుత్ సమస్యలపై రైతులు పలుమార్లు సబ్‌స్టేషన్లను ముట్టడించి నిరసనలు తెలిపినా సరఫరాలో ఆశించిన మెరుగుదల కనిపించడం లేదని రాజేశ్వరరావు విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయాలని, ఎండిపోయిన వరి, పత్తి పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహించకుండా, వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ



కార్యక్రమంలో యువజన నాయకుడు శివకుమార్, రైతు నాయకులు మల్లయ్య, లక్ష్మయ్య, గంగాధర్ రావు, మల్లుపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, గొల్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్, జిల్లా దళిత నాయకుడు నరసాపురం లింగం, చందు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకుల దసరా శుభాకాంక్షలు

### రాష్ట్ర నాయకులను ఘనంగా సన్మానించిన టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా నాయకులు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 జనంసాక్షి:** నిజామాబాద్ టీఎన్జీవో కేంద్ర కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర కోశాధికారిణి ఉమాదేవిని టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం జమ్మి ఆకును బంగారంగా భావించి అందజేస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొని రాష్ట్ర నాయకులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు

### ఎంపీ ధర్మపురి అర్వింద్,జిల్లా అధ్యక్షుడు దినేష్ కుల చారి పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి చేతుల మీదుగా పంపిణీ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 జనంసాక్షి:** ఇందూర్ నగరంలోని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా కార్యాలయంలో జిల్లా ఓబీసీ మోర్చా నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఎంపీ ధర్మపురి అర్వింద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిటీ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలో పేతానికి, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ,పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి వేణుగోపాల్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిజామాబాద్‌లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

### పేదల పక్షాన నిలిచిన పోరాట యోధుడు పండుగ సాయన్నకు ఘన నివాళులు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 జనంసాక్షి :** తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న జయంతి వేడుకలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదల పక్షాన నిలిచి, అన్యాయాలను ఎదిరించిన ప్రజా వీరుడిగా పండుగ సాయన్నకు చరిత్రలో ప్రత్యేక గుర్తింపు ఉందని నాయకులు పేర్కొన్నారు. ఆయన ధైర్యసాహసాలు, పేదలకు చేసిన సహాయం, సామాజిక న్యాయం కోసం నిలిచిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పండుగ సాయన్న ఆశయాలను, పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేస్తూ ఆయన జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెంపు నాగరాజు, రాష్ట్ర నాయకులు పోతంకల్ లక్ష్మీనారాయణ, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మెతుకు శివకుమార్, యూత్ విభాగం అధ్యక్షులు పెంచల మహేష్‌తో పాటు పలువురు ముదిరాజ్ నాయకులు, బీసీ నాయకులు పాల్గొన్నారు.



## పిఏసీఎస్ పాలకవర్గ మొదటి సమావేశం

**లింగంపేట్ అక్టోబర్ 22 (జనంసాక్షి)** లింగంపేట్ మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ బుర్ర నారా గౌడ్ ఆధ్వర్యంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. వడ్ల కొనుగోళ్లపై చర్చించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు సజావుగా సాగేలా చూడాలని చైర్మన్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో పెంటయ్య, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## దర్పల్లి సీఐ రామన్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన బంజారా నాయకులు

**సిరికొండ, అక్టోబర్ 22 జనంసాక్షి:** దసరా పండుగను పురస్కరించుకొని దర్పల్లి సీఐ రామన్ సార్‌ను బంజారా సేవా సంఘం అధ్యక్షుడు రూప్‌సింగ్ నాయక్‌తో పాటు బంజారా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం అధ్యక్షుడు రూప్‌సింగ్ నాయక్, బంజారా నాయకులు శివాజీ నాయక్, జీవన్ నాయక్, సర్పంచ్ రాంసింగ్ నాయక్ పాల్గొన్నారు.



### ఎస్‌డిఆర్ఎఫ్ నిధులతో చేపడుతున్న

# రోడ్డు పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం

## పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (జనంసాక్షి)**
జిల్లా కేంద్రంలోని 9వ వార్డులో ఎస్‌డిఆర్ఎఫ్ నిధులతో చేపడుతున్న మొరం రోడ్డు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని చైర్‌పర్సన్ సూచించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు ఆదేశించారు.పనుల కారణంగా స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్దేశిత సమయంలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, స్థానిక కౌన్సిలర్ నరేందర్ రెడ్డి, డీఈ హన్మంతరావు, ఏఈ వేణు ప్రసాద్, టీపీఓలు వినీత్, దేవరాజు, స్థానిక ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పండుగ సాయన్న ఆశయాలను కొనసాగించడమే ఘన నివాళి

## జయంతి వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (జనంసాక్షి):** బహుజన వీరుడు, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరొందిన పండుగ సాయన్న జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అదనపు కలెక్టర్ విక్టర్‌తో కలిసి పాల్గొని పండుగ సాయన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేవలం 38 సంవత్సరాల జీవితకాలంలోనే పేద కుటుంబాలకు అండగా నిలిచి, పేద ఆడపిల్లలకు కులమతాలకు అతీతంగా వివాహాలు జరిపించి వారి కుటుంబాల్లో పెద్ద కుమారుడిలా వెలుగులు నింపిన మహనీయుడు పండుగ సాయన్న అని కొనియాడారు. కులం, మతం అనే భేదాలు లేకుండా బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా పండుగ సాయన్న పోరాటం చేశారని తెలిపారు. ఆయన సేవలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం అందించే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్ప శ్రీనివాస్, పున్న రాజేశ్వర్, నీల నాగరాజు, కాళ్ల గంగరాజు, గజ్జెల బిక్షపతి, నంద రమేష్, బట్టు విఠల్, అరవింద్, భాను ప్రకాష్, కాళ్ల గణేష్, శివరాములు, మల్లన్న, ఎల్లయ్య, నరేందర్, చక్రధర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో పోలీస్ అమరవీరుల కుటుంబాల పరామర్శ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 జనంసాక్షి :**
పోలీస్ అమరవీరుల కుటుంబాలకు యావత్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఉత్తర్వుల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గురువారం కమిషనరేట్ పరిధిలోని అమరుల కుటుంబాలను ఆయన స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయ సహకారాల గురించి ఆరా తీశారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, ఏ సహాయం కావాలన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అమరుల కుటుంబాలకు అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి బాగోగులను పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్, రూరల్ పీఎస్ ఎస్హెచ్ఓ శ్రీధర్ రెడ్డి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రపాటి శ్రీను తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# అడవి లింగాలలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

**ఎల్లారెడ్డి అక్టోబర్ 22 జనంసాక్షి :**
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం అడవి లింగాల గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. పండుగ సాయన్న తెలంగాణ రాబిన్ హుడ్ గా ప్రజలకు సుపరిచితమని, పేద ప్రజల కోసం పోరాడిన యోధుడని కొనియాడారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడవి లింగాల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పెంట మానయ్య, ఉపాధ్యక్షుడు మన్నే శివ నంది, కోశాధికారులు అనప అశోక్, పందిటి సాయి కిరణ్ ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.



# బాజిరెడ్డి గోవర్ధన్, జగన్‌లను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన చిన్న వాల్గొట్ బీఆర్ఎస్ నాయకులు

**సిరికొండ, అక్టోబర్ 22 జనంసాక్షి:**
నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి బాజిరెడ్డి జగన్‌లను చిన్న వాల్గొట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ సందర్భంగా వారిని కలిసిన నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో సిరికొండ సొసైటీ మాజీ చైర్మన్ మైలారం గంగారెడ్డి, చిన్న వాల్గొట్ మాజీ సర్పంచ్ బొబ్బిలి రాజు, మోహన్ రెడ్డి, సాగర్ రెడ్డి, గంగాధర్, ముస్తఫా, సదానందం తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# వెట్టిచాకిరీ నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించాలి

## 'స్వేచ్ఛా రథం'ను ప్రారంభించిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (జనంసాక్షి)**
వెట్టిచాకిరీ నిర్మూలనతో పాటు కార్మికుల హక్కులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. వెట్టిచాకిరీ నిర్మూలన, బాధితుల రక్షణ, పునరావాసం, ప్రభుత్వ సహాయంపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన 'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని గురువారం కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వెట్టిచాకిరీ నిరోధక చట్టం అమల్లో ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఇటువంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులను గుర్తించి రక్షించడంతో పాటు వారికి అవసరమైన పునరావాసం, ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వేచ్ఛా రథం ద్వారా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, పని ప్రదేశాల్లో వ్యవసాయం, ఇటుక బట్టీలు, చేపలు, రొయ్యల పెంపకం, గనులు, క్వారీల్లో పనిచేసే కార్మికులకు వెట్టిచాకిరీ దుష్పరిణామాలు, కార్మికుల హక్కులు, ఫిర్యాదు చేసే విధానంపై అవగాహన కల్పించనున్నారు.

**టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ వినియోగించుకోవాలి**

వెట్టిచాకిరీకి గురైన వారు లేదా అలాంటి ఘటనల గురించి తెలిసిన వారు 080-69434343 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ డాక్టర్ మున్నం శశికుమార్ అధికారు లతో ప్రతిజ్ఞ చేయించారు. వెట్టిచాకిరీ బాధితులను గుర్తించి, రక్షించి, పునరావాసం కల్పించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, డీఆర్డీఓ దామోదర్, డీపీఓ మురళి, అంతర్జాతీయ న్యాయ సహాయ సంస్థ ప్రతినిధి ఆనంద్‌కుమార్‌తో పాటు కార్మిక, పోలీసు, మానవ అక్రమ రవాణా నిరోధక, న్యాయ సేవల సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక అలయ్ బలయ్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 జనంసాక్షి:**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక అలయ్ బలయ్ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. హైదరాబాదు లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో దసరా సమ్మేళనంలో భాగంగా అలయ్ బలయ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా స్నేహపూర్వక వాతావరణంలో కార్యక్రమం నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు.ఎన్నో ఏళ్లుగా క్రమం తప్పకుండా అలయ్ బలయ్ నిర్వహించడం కేవలం బండారు దత్తాత్రేయకే సాధ్యమైందన్నారు. వారి సంప్రదాయాన్ని కూతురు కొనసాగించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ సంస్కృతిని మరిచిపోకుండా ముందుకు తీసుకెళ్లడం గొప్ప పరిణామమన్నారు.

